
# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

20 జనవరి,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

## 21న నల్లగొండలో కెటీఆర్ రైతు మహాదర్నాను

# విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు






**మిర్యాలగూడ నవభూమి జనవరి 19:–** ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ లో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా మహా దర్నా నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్రావు తెలిపారు.రైతు దర్నాకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ రానున్నారన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు.. కెసిఆర్ గారు రైతు బంధు కింద 10 వేలు ఇచ్చారు.. కాగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 15 వేలు ఇస్తామని చెప్పి అధికారములోకి వచ్చి సంవత్సరం దాటిన ఇంతవరకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలములో అమలు చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని తెలిపారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా 21న రైతు దర్నా చేపట్టామని దర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విధ్యార్ధులు, మహిళలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు.సమావేశంలో డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మోహ్సిన్అలీ, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అంగోతు హాతీరాంనాయక్, మక్దూంపాషా, ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, కుర్ర సేవ్య నాయక్, అమరావతి సైదులు, చోగాని బిక్షం గౌడ్, మిర్యాల మధుసూదన్, జెర్రిపోతుల రాములుగౌడ్, పేరాల కృపాకర్ రావు, షోయబ్, బారెడ్డి అశోక్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, పునాటి లక్ష్మీ నారాయణ, ఐల వెంకన్న, సందేశీ అంజన రాజు, రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దుర్గా ప్రసాద్ గుడిసె, మజ్జిగపు సుధాకర్రెడ్డి, నాగభూషణం, కట్టా మల్లేష్ గౌడ్, కోల రామస్వామి, ప్రకాష్ నాయక్, ఫయాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకునేందుకు

# పార్టీ అండగా ఉంటుంది



# హక్కుల రక్షణకు కృషి



**మిర్యాలగూడ నవభూమి, జనవరి 19:–** హక్కుల రక్షణకు పాటుపడ్తామని మానవ హక్కుల రక్షణ, సంక్షేమ అవగాహన సంస్థ వ్యవస్థాపకులు జి.మాధవాచారి అన్నారు. సంస్థ అధ్యక్షుడు సగ్గు శివకుమార్, సలహాదారులు బైరి మురళీకృష్ణ సమక్షంలో ఆదివారం మిర్యాలగూడలో వ్యవస్థాపకులు ఆటో డ్రైవర్లు ఓనర్లు, కొంతమందికి ప్రభుత్వం కల్పించి మానవ హక్కుల పరిరక్షణపై ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాల సాధన ఏ విధంగా అనే అంశాలపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా కొంతమందిని సంస్థ నందు చేర్చుకోని పదవులను కేటాయించారు. తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అయినా మొహమ్మద్ నాజర్ అలీ మిర్జాకు సంస్థ రాష్ట్ర వర్కింగ్ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలను అప్పగించారు. ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మీర్జా, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పర్వాజ్ కి స్టేట్ ఆర్గనైజింగ్ యూత్ వైస్ ప్రెసిడెంట్, సంస్థ యూత్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ పర్వేజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతి పౌరుడి హక్కులు, విధుల కొరకు పోరాడుతామని మానవుల హక్కుల పరిరక్షణ కొరకు, ప్రభుత్వంచే ప్రజలకు అందజేస్తున్న పథకాలు సరైనవారికి అందించడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందుండి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయితగోని కొండల్ గౌడ్, పట్టణ తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి అఖిల్ స్కూల్ బస్సెస్ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు బస్టాండ్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పూర్ణ మిర్యాలగూడ ప్రాంతీయ వైద్యశాల ఆటో యూనియన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు బిక్షం సోహెల్ డిమార్ట్ ఆటో యూనియన్ కోశాధికారి గోవర్ధన్ పాల్గొన్నారు

## నూతన కార్యవర్గం వ్యవసాయ

# మార్కెట్ అభివృద్ధి కృషి చేయాలి



# పేద కర్షకులు, రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

### సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి



**మిర్యాలగూడ నవభూమి, జనవరి 19:–** పేదలకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక, కర్షక ఐక్యత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొచ్చి పని గంటలు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి గురిచేస్తున్నదని ఆరోపించారు. రోజుకు 12 గంటల పని విధానంతో కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారని విమర్శించారు. రైతన్న వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి వ్యవసాయం కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను కార్మిక రైతులను వివరించేందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు విధానాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకొని చైతన్య వంతులై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర, జిల్లా నాయకులు ఎం.రవినాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరుశు రాములు, మాలోతు వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిలుట్ల సైదులు, నాయకులు సత్యనారాయణ రావు, కోడిరెక్క మల్లయ్య వేణుధర్రెడ్డి, వాడపల్లి రమేష్, కోన్రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, రామారావు, వేణుగోపాల్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఎన్ఆర్ఎస్ కళాశాల సహకారం అభినందనీయం

### చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి

**కోదాడ జనవరి19 నవభూమి** వాలీబాల్ క్రీడాకారులకు కోదాడ ఎన్ఆర్ఎస్ ఐఐటి ఫౌండేషన్ కళాశాల వారు అందిస్తున్న సహాయ సహకారం అభినందనీయమని ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్కె బషీరుద్దీన్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కళాశాల వారు అందించిన ఐదువేల విలువగల వాలీ బాల్స్ ను క్రీడాకారులకు అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇటీవల సౌత్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్ కు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జట్టు తరఫున కెప్టెన్ వహించిన తురక సాయి, రాజు , శ్యామ్, వెయిట్ లిఫ్టింగ్ లో ప్రథమ బహుమతి సాధించిన ఎస్ పవిత్రులను వీరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, ఎన్ ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వేణుగోపాల్, మై హోం ఎస్టేట్ మేనేజర్లు చెరుకు అశోక్, విష్ణువర్ధన్ రావు, ఎస్సై కె వెంకటేశ్వర్లు, ఎస్కె ఖలీద్, మంద శ్రీనివాసరావు, సూర్య నారాయణ రావు, పి కళ్యాణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



### నూతన కార్యవర్గం వ్యవసాయ

# మార్కెట్ అభివృద్ధి కృషి చేయాలి

◆ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు

**కోదాడ జనవరి 19 (నవభూమి ప్రతినిధి)** వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎర్నేని బాబు నివాసంలో వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన వేపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బషీర్ లకు ఏర్పాటుచేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరము కలిసి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసుకుందామన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల ఆధ్వర్యంలో నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న అనుభవంతో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు .పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు నాయకులకు తప్పకుండా గుర్తింపు ఇస్తామన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ లు మాట్లాడుతూ తమకు ఇంత ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తామన్నారు. తమకు పదవి కేటాయించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి, సహకరించిన సీనియర్ నాయకులకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ కే జబ్బర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఒంటి పులి వెంకటేష్, చింతలపాటి శ్రీనివాస్, నలజాల శ్రీనివాస్, చందు నాగేశ్వరరావు, మందలపు శేషు, నెమ్మాది దేవమని ప్రకాష్ బాబు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి రమా శ్రీనివాస్, కోల్లా ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, కర్రీ





శివ సుబ్బారావు, ఖదీర్, కాజా, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు, లైటింగ్ ప్రసాద్, చింత బాబు మాదిగ, కాజా గౌడ్, గంధం పాండు, బొలిశెట్టి భాస్కర్, గంధం జానీ తదితరులు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకునేందుకు

# పార్టీ అండగా ఉంటుంది

◆ పోరాటాలు బిఆర్ఎస్‌కు కొత్తేమీ కాదు తప్పుడు కేసులకు భయపడేది లేదు

◆ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకే భవిష్యత్తు

◆ కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ జనవరి19(నవభూమి ప్రతినిధి)** ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ అండగా ఉంటుంది అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని దుర్గాపురం లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న పార్టీ తమదేనని మరల అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి గడప,గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ప్రజల కోసం నిరంతరం పనిచేశామని ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయమో ప్రజలందరికీ తెలిసి వచ్చిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కెసిఆర్ చేసి చూపించారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగర వేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మరల తాము అధికారంలోకి రాలేమని పై నుంచి కింది స్థాయి వరకు ఎవరికి తోచినంత వారు దోచుకుంటున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి సాగిస్తున్న పాలనను గడపగడపకు తీసుకువెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పోరాటాలు బి ఆర్ ఎస్ కు కొత్తేమీ కాదని పోలీస్ కేసులకు భయపడేది లేదన్నారు. మరలా పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు,కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మేదర



లలిత, మామిడి రామారావు, కోఆప్షన్ సభ్యులు సాధిక్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, సంపేట ఉపేందర్, కర్ల సుందర్ బాబు, కాసాని మల్లయ్య, ఇమ్రాన్ ఖాన్, బత్తుల ఉపేందర్, చీమ శ్రీను, అబ్దుల్ రహీం, అబ్బు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

### సుమారు రూ.5 లక్షల వరకు నష్టం





**కోదాడ జనవరి 19(నవభూమి ప్రతినిధి)** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామ పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్లకుంట గ్రామానికి చెందిన కస్తాల శివకుమార్ గ్రామ శివారులో ప్రధాన రహదారి ప్రక్కన కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకొని నివసిస్తు వ్యాపారం చేసుకుంటున్నాడు. శనివారం రాత్రి 11 గంటలకు నిద్రిస్తున్న సమయంలో దుకాణంలో షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దుకాణం మొత్తం దగ్ధమైంది. సమీపంలో ఉన్న నీటి సహాయంతో మంటలను ఆర్పి ప్రయత్నం చేశాడు. అప్పటికే దుకాణంలో సామాగ్రి ఫ్రిడ్జ్, కూరగాయలు, నిత్యవసర సరుకులు, కూల్ డ్రింక్స్, నగదు కూడా మొత్తం కాలిపోయినాయి. సుమారు 5 లక్షల వరకు నష్టం వాటిల్లింది అని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు దుకాణం వద్దకు వచ్చి పంచనామా నిర్వహించారు. తమకు న్యాయం చేయవలసిందిగా శివకుమార్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నవభూమి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నవ భూమి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ బిజెపి ఓబీసీ మోర్చా పేట జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు అదే క్రమంలో గరిడేపల్లి మండలం కల్మల్చెరువు గ్రామంలోని రమణారెడ్డి నివాసంలో నవ భూమి నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గోగులోతు కృష్ణ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలోబీ గరిడేపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోగులోతు కృష్ణ నాయక్ మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి నవభూమి పత్రిక విలేకరి షేక్ అబ్దుల్ రెహ్మాన్ కల్పన చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లూరి సత్యనారాయణరెడ్డి కార్యదర్శి బచ్చలకూరి శ్రీను టిఆర్ఎస్ నాయకులు గొర్రె సీతారాం రెడ్డి బొల్లగాని కృష్ణ నవీన్ బొల్లగాని హుస్సేన్ కోళ్ల కనకాల్ రెడ్డి గోగులోతు పాండు నాయక్ బెజ్జం దాసు బిల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎంపిటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు నవభూమి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్కే కులం రాజు గరిడేపల్లి మండల నవభూమి ప్రతినిధి షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు





# లలిత శతకం పుస్తకావిష్కరణ

◆ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జనవరి 19** పుస్తక పఠనం ద్వారానే మనిషి విజ్ఞాన మార్గంలో పయనిస్తాడని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు, జాతీయ సాహితి పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో ఆదివారం స్థానిక టై అండ్ డై అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో పట్టణానికి చెందిన సాహితీ రచయిత వడ్డపల్లి రాజేశ్వర్ రచించిన లలిత శతకం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జాతీయ తెలుగు సాహితీ పీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఏర్పాటు చేసిన సమావేశంలో లలిత శతక పుస్తకావిష్కరణను నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. మనిషిలోని మార్పులకు నిజమైన అర్థం పుస్తకం పట్టణ ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈనాటి పిల్లలకు శతక పద్యాల మీద తెలుగు సాహిత్యం పై అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. దేశభాషలందు లెస్స తెలుగని ఆనాడు అందరూ పొగిడిన నేడు మారుతున్న సమాజంలో మాతృభాషని చాలామంది మరిచిపోతున్నారని అలాంటి సమయాల్లో కూడా నిరుపేద చేనేత కార్మికుడిగా ఉన్న వడ్డేపల్లి రాజేశ్వర్ తన సాహితీ మక్కువ పై ఇలాంటి శతకాలను రూపొందించడం ఎంతో అరుదైన విషయమని ఆయన కొనియాడారు. ఇలాంటి భాష ప్రియులు ఉన్నంత కాలం తెలుగు భాష ఎల్లకాలం వర్ధిల్లుతుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ తెలుగు సాహితీ పీఠం అధ్యక్షులు నలబోలు నరసింహారెడ్డి, రావిరాల స్వామి, పట్నం కృష్ణకుమార్, రావూరి వనజ, రాపోలు అరుణ స్వామి, సీత శ్రీరాములు, రావూరి కృష్ణమూర్తి, పాండాల మహేశ్వర్, రుద్ర పాండురంగ శాస్త్రి, ఏ సుబ్బరామనాయుడు, విగ్నేశ్వర్, చక్రాల నరసింహ, నరసింహ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన అందరికీ సంక్షేమ

# ఫలాలు అందుతాయి

◆ దేశ్ముఖి గ్రామంలో రేషన్ కార్డుల సర్వేన పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జనవరి 19** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం మండలంలోని దేశ్ముఖి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు చేస్తున్న సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. అందరికీ రేషన్ కార్డులు అందించేందుకు ఇది నిరంతర ప్రక్రియని ఆయన అన్నారు. దారిద్ర రేఖకు దిగావున్న వారికి ఈ పథకం వర్తిస్తుందని గ్రామసభలో , వార్డుసభలో అందించిన దరఖాస్తులను కూడా పరిశీలించి రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయాలలో అర్హులైన వారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఎన్నిక చేసి ఎం లబ్ధి చేకూరా విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాల మరియు వార్డుల్లో సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, మండల ప్రత్యేకఅధికారి ఆర్ సునంద, ఎంపీడీవో భాస్కర్ , ఇన్చార్జ్ ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఎంపీఈఓ మజీద్, ఎమ్మారై వెంకట్ రెడ్డి



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జనవరి 19** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల ఉన్నత పాఠశాల 2005-2006 ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు స్థానిక కర్నాటి కళ్యాణ వేదిక ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి అనంతరం కేక్ కట్ చేశారు.ఎన్నో సంవత్సరాల కలయిక తర్వాత విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమతి, సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి, శారద, ఎంఎ షరీఫ్, బాణాల శ్రీనివాసచారి, జ్ఞాన కుమారి, పూర్వ విద్యార్థులు మానస, వరలక్ష్మి, రమ్య, శోభ, సునంద, హేమలత, నవత, లలిత, శోభ, సరస్వతి, శ్యామల ,సప్న, ప్రవంతి, సోఫియా, భాగ్యలక్ష్మి, అరుం జ్యోతి, పాల్గొన్నారు.

# అన్నెం రోషమ్మ మృతి భాధాకరం

## మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్





**కోదాడ జనవరి 19 (నవభూమి ప్రతినిధి)** అన్నెం రోషమ్మ మృతి బాధాకరం అని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం అన్నారు.మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన అన్నెం రోషమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని రోషమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. రోషమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రోషమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఉద్దండు, మండల యూత్ అధ్యక్షులు వెంకటరెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ ఖాన్,గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ అన్నెం వెంకట్ రెడ్డి,మండల నాయకులు జిల్లా బోసుబాబు, బుర్రా వంశీ,రమేష్ ,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

## సత్ సమాజ నిర్మాణానికి జనయేత్రి ఫౌండేషన్

# ఏర్పాటు అభినందనీయం

## డిఎస్పీ రాజశేఖర్ రాజు






**మిర్యాలగూడ నవభూమి జనవరి 19:-**సత్ సమాజ నిర్మాణానమే ఉద్దేశంగా జనయేత్రి ఫౌండేషన్ స్థాపించడం ఎంతో అభినందనీయమని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర రాజు అన్నారు. పట్టణంలోని రామచంద్ర గూడెం ఎస్వి ఫంక్షన్ హాల్లో జరిగిన జనయేత్రీ ఫౌండేషన్ నాల్గో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ జీవితంలో ఫౌండేషన్ మంచి రిజల్ట్ సాధించాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ షీ టీం సహకారంతో సేవలందించడం చాలా సంతోషకరమని జనయేత్రీ ఫౌండేషన్ కు పోలీస్ సహకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగాల పేరిట మోసగాళ్ల చేతుల్లో యువకులు మోసపోవద్దని పేర్కొన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సంపత్ కుమార్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ విద్యా వైద్యం మరింత సేవలు అందించాలని అన్నారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందు ముందు బడుగు బడిగిన వర్గాలవర్గాల పిల్లలు చదివే పాఠశాలలను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలను బలోపితం చేయాలని కోరారు. 4 సంవత్సరాల క్రితం విత్తనంగా ఉన్న ఫౌండేషన్ నేడు పెద్ద వృక్షంగా మారిందని తెలిపారు. హాస్య సినీ నటులు సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరో రోగులకు రక్తదానం చేసి జనయేత్రి సభ్యులు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అభినందించారు. అదే విధంగా, ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని కోరారు.సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జబర్దస్త్ సినీ ఆర్టిస్ట్ వాసు వన్స్ మోర్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో నిరుపేద ప్రజలకు సేవలందిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్ ముందు ముందు ఇంటర్నేషనల్ స్థాయిలో ఫౌండేషన్ కొనసాగాలని అన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల,మత, వర్గ,వైషమ్యాలకు తావు లేకుండా, సహృదయంతో సేవానిరతిని పాటిస్తూ నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, ఆర్తితో తల్లడిల్లే అభాగ్యులకు సహాయ సహకారాలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందచేయాలనే సంకల్పంతో పాటు వివిధ రకాలుగా సేవలు చేస్తూ రక్త దాన శిబిరాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేస్తూ, చేపిస్తూ ప్రాణాపాయం నుండి కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ,అన్నదానం, దుప్పట్ల పంపిణీ, మజ్జిగ పంపిణీ, చలి వేంద్రాల ఏర్పాటు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో, నిరాశ్రయులకు పండ్లు, భోజనం ఏర్పాట్లు, విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ, ఆపదలో ఉన్నవారికి నిత్యావసర సరుకులు, నిస్సహాయులకు ఆర్థికంగా, హార్థికంగా సహాయ సహకారాలు, రక్తదానాలు, ఇంకా ఇలా ఎన్నో సేవలను అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత తొలి మహిళా ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, కరాటే గ్రాండ్ మాస్టర్ గోల్డ్ మెడలిస్ట్ నర్ర లక్ష్మి సామ్రాజ్యం, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్పర్సన్ చలమల హైమావతి, సోషల్ వర్కర్, కవి, రచయిత, రాష్ట్ర ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అజ్మత్ ఖాన్, సామాజికవేత్త, సీనియర్ లెక్చరర్ చిలివేరు శంకర్, హైకోర్టు న్యాయవాది హమీద్, ప్రముఖ వైద్యులు జాడి రాజు, బాలాజీ, తులసి రామ్, నాగుర్, అర్బాబ్ ఖాన్, వికాస్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రామ్నాయక్, మధీహా, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు కంచర కుంట్ల దయాకర్రెడ్డి , జాజాల కృష్ణ, గాదె నరసింహ, కోట సైదులు, ఫౌండేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె కిషోర్ కుమార్, తాజ్ బాబా, సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, డివిజన్ కార్యదర్శి ఉబ్బని రవి, ఫౌండేషన్ బోర్డు సభ్యులు అహ్మద్, ఖాజా, వరలక్ష్మి, వివిధ జిల్లాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్యాపేట నవభూమి :** మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్పవార్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ పీ శ్రీవాణి అన్నారు. పనిప్రదేశాల్లో మహిళపై లైంగిక వేధింపులు, నివారణ, నిషేధం, పరిష్కారం, చట్టాలపై శనివారం కలెక్టరేట్లో జిల్లా సమాఖ్య మహిళలకు, మండల సమాఖ్య మహిళలకు, ఎనజీవోలకు, మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. 10 మందికన్నా ఎక్కువగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంఘటిత, అసంఘటి త రంగాల్లో పనిచేస్తున్న మహిళలపై జరుగుతున్న వేధింపులు నిరోధించడానికి మహిళలు వారు పనులు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో నర్సింహారావు, ఏసీడీపీవో రూప, ఫిర్యాదుల కమిటీ చైర్మన శిరిష, సభ్యులు లత, అనసూయ, జిల్లా మిషన కోఆర్డినేటర్ చైతన్యనాయుడు, జండర్ నిపుణులు రేవతి, వినోద్, తేజస్వీని, క్రాంతి, సఖి సిబ్బంది, ఎనజీవోలు, డీఎల్ఎసఏ సిబ్బంది పాల్గొన్నారు.గణతంత్ర వేడుకలను ఏర్పాట్లు పూర్తిచేయాలి గణతంత్ర దినోత్సవాలకు ఏర్పాట్లు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్లో జరిగిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ జనార్ధనరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్గ్రౌండ్లో నిర్వహించేందుకు అధికారులు ముందు ప్రణాళికలు నిర్వహించుకుని సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు.కలెక్టర్ను కలిసిన లింగుమంతులస్వామి దేవాలయ చైర్మన కలెక్టర్ తేజస్ నందలాల్పవార్ను ఇటీవల నూతనంగా ఎన్నికైన పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ కమిటీ చైర్మన పోలెబోయిన నర్సయ్యయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరితో పాటు కమిటీ సభ్యులు కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్నమల్లయ్య, పోలెబోయిన నరేషపిల్లై కలిశారు.



# చెన్నకేశ్వర స్వామి నూతన దేవస్థాన కమిటీ అధ్యక్షుడిగా గుండ్ల రమేష్ గౌడ్

## నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల సన్మానిస్తున్న నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జనవరి 19** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపురం లో గల శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒకటో వార్డు కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్ల రమేష్ గౌడ్, కనుకున్నారు అనంతరం నూతన కార్యవర్గాన్ని నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమంలో. మునుకుంట్ల చంద్రమౌళి, కొండమడుగు భీమయ్య , ఉడుగు శ్రీకాంత్, గోదాసు శ్రీశైలం ,కొండమడుగు రాజు, పోశయ్య, రమేష్ ,బిక్షపతి, వేణు, పాండు, వీరస్వామి, బాలయ్య, దర్శన్, జగన్ ,బాలకృష్ణ, ,కృష్ణ,మల్లేష్, బాలయ్య, శివరాజ్, మధు, కుమార్, ప్రభు, శ్రీను,బలరాం, భాస్కర్.

# త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలకు గురికావద్దు

## ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




**కోదాడ జనవరి 19 నవభూమి** త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలకు గురికావద్దు అని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. ఆదివారం పట్టణంలో రంగా థియేటర్ సెంటర్ లో వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. రోడ్డు భద్రత మాసో త్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

**కోదాడ జనవరి19 నవభూమి** కోదాడలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాల కార్యక్రమం ఆదివారం పట్టణంలోని స్థానిక మేళ్లచెరువు కాశి నాదం ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ముందుగా త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్సీ రంగాచార్యుల శిష్య ప్రశిష్య బృందంతే చేసిన గనకచేరి వీక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ సభ్యులు ఉషారాణి, రంగారావు, నిఖిల్, మధు వాణి, పోతుగంటి నాగేశ్వరరావు, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి, నవభూమి,:** తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా చింతకింది మురళీ ని ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఏలే అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం అభిలాష్, సహాయ కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జెల ఉపేందర్ మరియు కార్యవర్గ సభ్యులు గారాపోలు సోమనారాయణ, అక్కల రమేష్, తుమ్మవిజయ్, మిర్యాల యాదగిరి, మెతుకు సాయి, చింతకింది వీరాస్వామి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, తుమ్మభిక్షం, మహేశ్వరం వెంకటేశ్వర్లు, వైట్ల మురళీ, కోమటి భిక్షపతి, తుమ్మ రాజు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు

## ఘనంగా హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు

## టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ జనవరి 19 (నవభూమి ప్రతినిధి)** ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ప్రసిద్ధిగాంచిన హజరత్ ఖజా గరీబ్ నవాజ్ ఉరుసు 75వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నడుమ అన్ని పార్టీలకు చెందిన నాయకులు గంధమును శిరసున ధరించి మేళతాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో ఐకమత్యాన్ని చాటి చెపుతాయని అన్నారు. హజరత్ ఖజా గరీబ్ నవాజ్ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు షేక్ భాజన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రీ సుబ్బారావు,డేగ శ్రీధర్, సిపిఎం నాయకులు ముత్యాలు,ఎమ్మెల్సీ నాయకులు ఏపూరి రాజు, దర్గా ముజావర్ కాజా, బచ్చు అశోక్, అలీ భాయ్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.





# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన రాష్ట్ర టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**పెన్‌పహాడ్ప్రతినిధి జనవరి 19( నవభూమి)** మండల పరిధిలోని మాచారం గ్రామ పరిధిలోగల గుడిబండ తండాలో స్వర్గీయ ముదిరెడ్డి గవాస్కర్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ముదిరెడ్డి రంగారెడ్డి లలితమ్మ పుణ్య దంపతులు నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి ఈరోజు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలో ఒకేసారి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది. రేపు ప్రతి గ్రామంలో ప్రతి పేదవాడికి 5 లక్షల రూపాయల తోటి డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కూడా మనం కట్టించబోతున్నాం అని అందరికీ హామీ ఇస్తున్న మీ యువ నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి నాయకత్వంలో ఈ తండాలో ప్రతి పేదవాడికి కూడా ఇల్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా మనవి చేస్తున్న,రేపు 26వ తారీకు నుంచి మనకు నాలుగు పథకాల అమలు చేయబోతున్నాం ముఖ్యంగా ఎవరైతే భూమిలేని నిరుపేదలు ఉన్నా రో వాళ్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వబోతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ బెల్లంకొండ శ్రీరాములు కుందూరు వెంకటరెడ్డి గాయం కరుణాకర్ రెడ్డి షఫీ ఉల్లా అఖిల్ రెడ్డి నవీన్ అనిల్ నితిన్ రవి తదితరులు పాల్గొన్నారు.



